రౌడీపిల్ల

యజ్ఞంశెట్టి శౌరి

సీత మా మామయ్యకూతురు. నాకంటె అయిదేళ్లు పెద్దది. నాకు బాగాగుర్తుంది. చిన్నప్పుడు నేను సూరిబాబ్యలరావు పంతులు బడికి వెళ్లనని మారాంచేస్తుంటే, మా అమ్మ, రెండిళ్లవతల ఉన్న మామయ్య వాళ్లింటికెళ్లి సీతతోచెప్పి వచ్చేది. వెంటనే సీత చక్కావచ్చి నాచెవి మెలిపెట్టి తనతో పాటు బడికి చక్కాలాక్కుపోయేది. అంచేత అప్పట్లో అదంటే నాకు భయం, కోపం కూడా ఉండేవి. అప్పుడప్పుడు దానిమీద కోపమొచ్చి 'రౌడీ' అని తిట్టేవాడిని. అదినవ్వి ఊరుకొనేది. ఇలా అన్జెప్పి అవడం నే నొక్కడినేకాదు. మా బంధువులు, మా పేటలో కుర్రాళ్లూ అందరూ అనే వాళ్లు. ఆఖరికి అత్తయ్య కూడా సీతచేసే అల్లరి పనులకు విసిగిపోయి 'నిజమేరా చిన్నా! ఇది వట్టి రౌడీపిల్ల. నా కడుపు నెలాపుట్టిందో తెలీడంలేదు. ఛస్తున్నా పనుకో దీనితో!' అనేది.

తను అయిదోక్లాసు రెండో సంవత్సరం చదువుతూండగా జరిగిన ఓ సంఘటన నేను మరచిపోలేను. బహుశా అప్పటి నుంచే సీతకి 'రౌడీపిల్ల' అనేపేరు వచ్చిందను కొంటాను. ఆరోజు రిసెస్‌లో కొంత మంది కుర్రాళ్లు సీతవాళ్ల పెరట్లోని జామచెట్టెక్కి కాయలు కోసుకొనడం మొదలెట్టారు. సీత వీళ్లనిచూసి ఇంట్లోకెళ్లి ఓ కర్రతెచ్చి తనూ చెట్టెక్కి వాళ్లని కొట్టడం మొదలెట్టింది. ఆ ఖంగారులో ఓ కుర్రాడు చెట్టుమీదనుంచి క్రింద పడిపోయాడు. కొద్దిగా దెబ్బలు తగిలినయి. వెంటనే అతనిని హాస్పిటల్‌కి తీసుకుపోయారు. ఆ రోజునుంచీ సీతకథ మొదలయిందనుకోవచ్చు. దానితో మాట్లాడ్డానికి అందరికీ భయంగా వుండేది. దానికి మొఖమాటం, భయం ఏమీ లేవు. ఏవరినయినా సరే ఎంత మాటయినా మాటగా అనేసేది.

సీత హైస్కూల్లో అడుగుపెట్టినకొద్ది రోజుల్లోనే అందరిచేతా గుర్తించబడింది. మా వూళ్లోజనం చాలా చిత్రమయివాళ్లు. ఏదయినా ఓ క్రొత్త వస్తువు కనబడితే ఎగబడి చూసేవాళ్లు. అంతటితో వదలరు. దానిని హేళనచేయడానికి ప్రయత్నిస్తారు. వాళ్లకి ఏదయినాసరే 'పాత' అంటే ఇష్టం. అలాంటి మా ఊళ్లో సీత మొదటిసారిగా పంజాబీ డ్రస్ వేసుకొని స్కూలుకెళ్లేది. నడక కూడా, తలెత్తుకొని, ఠీవిగా, అచ్చం మొగపిల్లాడిలా నడిచేది. నేను ఫోర్త్‌ఫారంలో కొచ్చేసరికి సీత యస్సెల్సీ చదువుతోంది. రోజూ తనతోబాటు నన్నూ స్కూలుకి పిల్చుకు వెళ్లడం మళ్లీ మొదలయింది. హైస్కూల్లో కొచ్చింతర్వాత మొగ పిల్లలు, ఆడపిల్లల్లోని ఆడతనం కోసం వెదుకుతారు. సీత చాలామంది యస్సెల్సీ కుర్రాళ్ల దృష్టి నాకర్షించింది. స్కూల్లో చాలామంది ఆడపిల్లలకంటే సీత అందంగా వుండేది. ఉన్నట్లుండి రత్నారావు అనే కుర్రాడొకతను సీతని ప్రేమించటం మొదలెట్టాడు. అతను ఓ చిన్నసైజు రవుడీ. యస్సెల్సీ అప్పటికి నాలుగోసారి చదువుతున్నాడు, రోజూ సీత వెనక తిరగడం, నవ్వడం, పోజులు కొట్టడం చేస్తున్నాడట తను. ఇలా అని చాలారోజుల తర్వాత నాతో చెప్పింది.

'చూస్తూండు! ఎప్పుడో వాడిభరతం పడతాను' అని కూడా అంది. నాకు చాలా భయంవేసింది. వాడితో పోట్లాడ్డం అంతమంచిదికాదు. అదే సీతతో చెప్తే, 'ఊహూ! అలాగా! సిగ్గులేపోతేసరి. నీకెందుకు, వాడిపని నేను చూసుకొంటానని ధైర్యం చెప్పడం పోయి నన్ను కూడా భయపెడుతున్నావా?' అంటూ సిసింద్రీలా లేచింది. సరేనన్జెప్పి నేను నోర్మూసుకు కూరుకుండిపోయాను. సీత చెప్పినంతా చేసింది. తను ఇంటికొచ్చేప్పుడు ఓరోజు రత్నారావు దోవలో ప్రేమలేఖ అందించాడట. ఆ ఉత్తరం మర్నాడు ప్రొద్దున్నే తీసుకెళ్ళి హెడ్మాష్టరుగారికందజేసింది. హెడ్మాష్టరు రామయ్యగారంటే సామాన్యమయిన మనిషికాదు. విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో ఆయన చాలా నిర్దాక్షిణ్యంగా, ఓ డిక్టేటర్‌లా ప్రవర్తించేవాడు.

'నా విద్యార్థులకి చదువు రాకపోతే ఫరవాలేదు. కానీ వాళ్ళల్లో క్రమశిక్షణ లోపిస్తే సహించను' అంటూండేవాడు. అప్పటికప్పుడే అన్నిక్లాసులకి నోటీస్ పంపించి స్కూలంతటినీ అసెంబుల్ చేయించారు. అందరిముందు రత్నారావుని నుంచుండబెట్టి అతనుచేసిన మహత్తరమైన పనినీ, అందు మూలాన అతనికి లభించిన బహుమతీ (టి. సి. ఇచ్చి గెంటేయడం) వివరించి, అక్కడే కేన్‌తో అతగాడిని సత్కరించి వదిలారు. ఆ తరువాత రత్నారావు మళ్ళీ నాక్కనిపించలేదు. ఇంత జరిగినా సీతంటే కుర్రాళ్ళకి వెటకారం మరింత ఎక్కువయింది.

'ఒరేయ్! అగ్గిబరాటా వస్తోందిరోయ్ తప్పుకోండి! లేపోతే టి. సి. ఇప్పించేస్తుంది...' అంటూండేవాళ్ళు ఆమెని చూడగానే. ఇవిగాక కొన్ని అసభ్యకరమయిన మాటలుగూడా వినబడుతుండేవి. సీతని గురించి కొన్ని ఈక్వేషన్లు గోడమీద వెలిసినయి. ఈ పరిస్థితుల్లో ఆమెతో పాటు స్కూలుకి పోవాలంటే నాకు చచ్చేంత సిగ్గుగానూ, భయంగానూ ఉండేది. ఆమెనుంచి తప్పించుకు తిరగటానికి విశ్వప్రయత్నం చేసేవాడిని. ఆయేడు సీత యస్సెల్సీపాసయి కాలేజిలో అడుగుపెట్టిం తర్వాత నాకు కొంచెం రిలీఫ్ దొరికింది. అయినా మా కాలేజి, హైస్కూలు రెండూ ఒకే కాంపౌండ్‌లో ఉండటం మూలాన, అప్పుడప్పుడు ఆమెతో కలిసి వెళ్ళక తప్పేదికాదు. కాలేజిలో సంగతులన్నీ అప్పుడు నాతో చెప్పేది. తన స్నేహితురాండ్ర గురించి, వాళ్ళ ప్రేమికుల గురించి, వాళ్ళు తనకు చూపించిన ప్రేమలేఖలు గురించి, నవ్వుకొంటూ చెపుతూండేది. కాలేజి లెక్చరర్లకి తమాషా పేర్లు కూడా పెడుతూండేది. తోటరాముడనీ, అగ్గిరాముడనీ, చారలగుర్రం అనీ, రకరకాలుగా ఉండేవి. ప్రిన్సిపాల్ పేరు బేబి ఎలిఫెంట్ అట.

నేను యసల్సీ పాసయి పి. యు. సిలో కొచ్చేసరికి సీత బి.ఏ. సెకండియర్‌లో ఉంది: అప్పటికే 'సీత' అంటే ఎవరో కుర్రాళ్ళందరికీ తెలిసిపోయింది. కారణం ఆవిడ సైకిలు. ఆయేడు మామయ్యతో పోట్లాడి ఎలాగయితేనేం ఓ ఆడపిల్లల సైకిల్ కొనిపించింది. సీతకి సైకిలు కొనే విషయమయి అత్తయ్య, మామయ్య పోట్లాడుకొని రెండ్రోజులు మాట్లాడుకోలేదు:

'ఇదుట్టి రౌడీ పిల్లయిపోతోంది. ఏ ఆడపిల్లా త్రొక్కని సైకిలు దీనికి మాత్రం ఎందుకు? మొన్నటికి మొన్న వద్దంటున్నా వినకుండా, సైలరుదగ్గరికెళ్ళి మొగపిల్లాడిలా చొక్కా, పంట్లాము కుట్టించుకొంది. దాన్ని పూర్తిగా మీరే చెడగొడుతున్నారు. దీని వెకిలిచేష్టలు చూస్తే, కుర్రాళ్ళ వేళాకోళం పట్టించక వదులుతారేమిటి? ఏమయినా సరే సైకిలు కొనడానికి వీల్లేదు...' అంటూ పట్టుబట్టింది అత్తయ్య.

కాని మామయ్య వినిపించుకోలేదు. ఆయనకి సీతంటే విపరీతమయిన ప్రేమ. కొడుకయినా, కూతురయినా తనొక్కర్తే అవడం మూలాన అడిగినదేదీ కాదనకుండా సమకూరుస్తుండేవాడు. అంచేత అత్తయ్య మాటలకి సున్నా మార్కులేసి సైకిల్‌కొనేశాడు. అక్కడ్నుంచి ఓ వారంరోజులపాటు ఏనుగుల బంగళాదగ్గర మైదానంలో నేను సీతకి సైకిల్‌నేర్పాను. ఆ తరువాత ఝామ్మని సైకిల్‌మీద రోజూ కాలేజి కెళ్ళడం మొదలుపెట్టింది. ఆమెనిచూడ్డానికి చాలామంది పరాసుపేట రోడ్డుమీద సాయంత్రం టైముకి నిరచుంటుండేవాళ్ళు.

అదే సంవత్సరం నాకు టైఫాయిడ్ జ్వరంవచ్చింది. సుమారుగా నెల్రోజులు మంచంమీదుండిపోయాను. ఆ నెల్రోజులూ తనూ కాలేజి ఎగ్గొట్టి ఆమె నాకుచేసిన శుశ్రూషలు తలుచుకొంటే ఇప్పటికీ నాకళ్ళ వెంబడి నీళ్ళు తిరుగుతాయి. అప్పటినుంచి నేను సీతని మామూలు అమ్మాయిలాకాక ఓ దేవతలా భావించుకొనేవాణ్ని. ఆ నెల్రోజుల్లోనూ తనుబాగా చిక్కిపోయింది. జ్వరం తగ్గిం తరువాత నేను ఆమెతో అన్నాను. 'సీతా! నువ్వు మా అమ్మకంటె ఎక్కువగా ఈ నెల్రోజులూ నన్ను కనిపెట్టుకొని ఉన్నావు. ఇలాంటి విపరీతమయిన అభిమానం నేను సినిమాల్లో చూసినప్పుడు హేళనగా నవ్వుకొనేవాణ్ణి. కానీ నిన్ను అదే పరిస్థితిలో చూస్తూంటె నేనెంత అమాయకుడినా అని ఆశ్చర్యం వేసింది.' ఆరోజునుంచి సీత నాకు ఆత్మీయురాలయిపోయింది. ఏ పనయినా ఆమె సలహాలేందీ చేసేవాణ్ణికాదు. నాకు సంబంధించిన ప్రతి విషయమూ ఆమెకు తెలియాల్సిందే.

ఆ మరుసటి సంవత్సరమే సీతకి వివాహం చేయడానికి ప్రయత్నాలు జరిగినయి. అత్తయ్య కొంచెం పూర్వాచారపు మనిషవడం మూలానసీత పెళ్ళివిషయమై మామయ్యని పోరేసింది. సీతని చూడ్డానికి మొదటగా ఓ మెడికల్ రిప్రజెంటేటివ్ వచ్చాడు. ఆరోజు నేనూ అక్కడే ఉన్నాను. అత్తయ్య ఆమెని అలంకరించబోతే ఎదురు తిరిగి 'ఛవ్! వాడెవడికోసమో నేను అలంకరించుకోవడ మేమిటి? ఇదేమయినా బొమ్మలాటా?...' అనేసి చకచకనడిచి అతనికెదురుగా సోఫాలో కూలబడింది. ఆ తరువాత అతనో ప్రశ్న అడిగితే, తను రెండు ప్రశ్నలడగడం మొదలెట్టింది. ఇంత గొడవ జరిగినా ఆ కుర్రాడికి సీత నచ్చింది, పెళ్ళాడ్డానికి ఒప్పుకొన్నాడు. అందరూ తీరిగ్గా సంతోషపడుతూంటే సీత శివాలెత్తి హాల్లోకొచ్చి 'ఆ నల్లటి కుర్రాణ్ణి నే జేసుకోను...' అనేసింది. మా పిన్నిపిల్లి 'అదేమిటే! నలుపయితేనేం? కుర్రాడు చక్కగా ఉన్నాడుగదా' అని నచ్చచెప్పబోతే 'అంతచక్కగా ఉంటే బాబాయికి విడాకు

లిట్‌క్విజ్ నెం 54 – 18 క్లూలు

1. ఒక భావము మరియొకదానికి గొనిపోవునట్లే ఒక కార్యం / లక్ష్యం తరుచుగా మరియొక దానికి దారితీయును.

2. మనో ప్రవృత్తి / చపలత మరియు మీ కార్యదీక్ష జీవనమందలి రెండు ముఖ్యాంశములు.

3. దాడిచెదలటం / వెనక్కి జంకటం ఒక సహజ స్వభావం. అది ప్రతి సామాన్య వ్యక్తియందును ఉండును.

4. జనులలో మైత్రి/సమత్వం ఎన్నటికీ ఎచ్చోటను పూర్తిగా లభ్యపడదు.

5. మీ వయస్సు ముదురుచున్నకొలదీ క్షమత/బుద్ధి సహజంగా మారుతూ వుంటుంది.

6. ప్రబల విశ్వాసం / సాహసం మరియు ఉద్దేశ్యం నిమిత్తం దృఢ సంకల్పంతోపాటు ఆత్మయొక్క సహనశీలత మరియు వినమ్రత ఉండవలయును.

7. మృత్యువు/నమ్మిక లేనిదే అభివృద్ధి ఉండనే వుండదు.

8. నిజమైన మానవుడు, అతడు నిజమైన మానవుడు కాబట్టి సర్వదా ఉదారుడు/వినమ్రుడు మరియు అహింసకుడుగానే వుండ వాంఛించవలెను.

9. జ్ఞానం / జీవనం యొక్క విశేషత అది ప్రకటమగుటయే.

10. వివాహం/నైతికత యొక్క సారం దాని స్థిరత్వం, వ్యాపకత అంతవున్నది.

11. దృష్టి శుద్ధమైనదై మరియు రచనాపూర్ణం/శుద్ధం అయినప్పుడు సదా ఆనందం వుంటుంది.

12. సత్తా / దురాగ్రహం పక్షపాతానికి దారితీస్తుంది. దానివల్ల మనం మనకు కూడ హాని కలిగించుకుంటున్నాము అని స్పష్టంగా విదితమైనావరే.

13. మనం అందరము ఇచ్ఛవున్నా లేకపోయినా మనము దాని అంగమై యున్నటువంటి జగత్తుకు సార్థకతయందు తోడ్పడతాము. మరియు దాని అభ్యుదయం / ఉద్దేశ్యం వరకు సాగించుటలో సహాయం చేస్తాము.

14. జీవనమందు ప్రతి స్వల్పకార్యమున్ను, ఎంత సామాన్యమైనదైనా, సృజనాత్మక కృతియై వుండును కాబట్టి ముక్తి/సంతుష్టికి ఒక సాధనము.

15. గృహమందు తల్లికి మరి యెవ్వరున్ను ప్రతిలేరు ఆమె సాంసారిక సురక్ష / స్థిరతా రూపక జీవిత స్వరూపమై యున్నది.

16. ప్రకృతియందు అంత ప్రశాంత నిర్మలత/సాదాశత గలదు.- ఎంతో ఎక్కువ ఉద్వేగం, కల్లోలం, లేక సందడి ఉరవడి కలిగినా భంగపడనట్టిది.

17. ఇతిహాసమందు మానవుడు జగడం / యాతనను తొలగించుటకంటె కలిగించుటకే ఎక్కువగా చింతన కలిగియుండునట్లు తోస్తుంది. అది అవగాహన చేసుకొనుట కష్టసాధ్యమైన వింతయగు సత్యం.

18. విశిష్ట సమాజం యొక్క ముఖ్య విశేషత, జీవనమందు, కళయందు ఒకటినొకటి ననుసరించే తమ ప్రతిభ / రసజ్ఞతను సంరచించుటయే.

No. 54: 18 CLUES

(1) Just as one idea leads to another, one **Act / Aim** often leads to another.

(2) **Activity / Agility** of mind and Interest in your work are the two most important things in life.

(3) There is a form of **Aggression / Regression** that is normal existing in every normal human being.

(4) **Amity / Equality** among peoples has never been attained any where.

(5) **Competence / Intelligence** does, of course, vary as you grow older.

(6) Tolerance and humility of spirit must accompany great **Confidence / Courage** and great commitment to purpose.

(7) Without **Death / Faith** there is no progress.

(8) The true man, because he is a true man, must seek ever to be **Humane / Humble** and non violent.

(9) The one characteristic of **Learning / Life** is that it unfolds.

(10) The essence of **Marriage / Morality** is its stability and universality.

(11) When vision is pure and when creation is **Perfect / Pure** there is always joy.

(12) **Power / Prejudice** leads to discrimination even when it is clear that by means of it we are also insuring ourselves.

(13) We all, whether we will it or not, contribute to the meaning of the universe to which we belong and help in working out its **Progress / Purpose**.

(14) Every little work in life, however humble, can become an act of creation and there for a means of **Salvation / Satisfaction**.

(15) There is no substitute for the mother in the home. The living embodiment of domestic **Security / Stability**.

(16) There is quiet **Serenity / Simplicity** about nature which is not marred by even so much as a show of hurry disorder or bustle.

(17) Down history man seems to have been more concerned to cause **Strife / Suffering** than to ease it; A strange fact that it is difficult to understand.

(18) The main characteristic of a classical society is its cultivation of **Talent / Taste**, simultaneously seen in life and art.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిట్‌క్విజ్ పేజీలో ప్రచురించబడును.

రౌడీ పిల్ల

లిచ్చి ఆ కుర్రాణ్ణి నువ్వేచేసుకో!' అని క్రూయల్‌గా జవాబిచ్చింది. దాంతో మా పిన్నికి వళ్ళు మండిపోయి సీత నలాచిన్నా పెద్ద లేకుండా పెంకిగా, పెంచినందుకు అత్తయ్యని దులిపేసి బండెక్కేసింది. నాకు మాత్రం సీత ఆ కుర్రాణ్ణి వద్దనటంలో అనుచితం ఏమీ కన్పించలేదు. తెల్లగా అందంతో మెరసిపోయేసీతకి ఆ కుర్రాణ్ణి కట్టెయ్యడం చూడడం నాకూ నచ్చలేదు. అంత ధైర్యంగా వ్యవహరించినందుకు ఆరోజు సాయంత్రం సీతకి అభినందలు తెలిపేను.

సీత ఫైనలియర్ ఎగ్జామిన్స్ వ్రాసేసింది. సెలవులిచ్చారు. ఎలాగోలా ఆమెకి వివాహం చేయడానికి ప్రయత్నాలు మహా చురుకుగా జరిగినయి. ఆరోజు వాళ్ళింటికెళ్ళేసరికి తనగదిలో కూర్చుని ఏదో పుస్తకం చదువుతోందామె.

'ఏమిపుస్తకం అది!' అంటూ లాక్కొని చూశాను.

'సెక్స్ విజ్ఞానం' గురించి వ్రాయబడిన ఇంగ్లీషు పుస్తకం అది.

'ఏమిటీ పుస్తకం?' ఆశ్చర్యంగా అడిగాను.

'ఏమి టేమిటోయ్! ఇంగ్లీష్ నీకు రాదూ?' అంది విసుగ్గా.

'అందుకే అడుగుతున్నా! ఇలాంటి పుస్తకాలా చదవటం?'

'ఏం? తప్పా'

నాకు జవాబు తెలీలేదు. అది తప్పో కాదో నాకు తెలీదు. సీతలాంటి అందమయిన అమ్మాయి ఇలాంటి పుస్తకాలు చదవటం నాకంతగా నచ్చలేదనే చెప్పాలి. అదే అంటే ఆమె కోపంతో అదిరిపడింది.

'బ్లడీ ఫెలో! నువ్ ఓ అమ్మమ్మగా పుట్టివుంటే బావుండేది. మనం అన్ని విషయాలు గురించీ తెలుసుకొంటున్నప్పుడు సెక్స్ గురించి ఎందుకు తెలుసుకోకూడదు! ఫారిన్‌లో సెక్స్ కూడా ఓ సబ్జెక్ట్‌గా 'టీచ్' చేయడం లేదూ? వాళ్ళంపిచ్చాళ్ళా?' అంటూ వివాదంలోకి దిగింది.

'అది సరే! నీకు ఏదో సంబంధం నిశ్చయమయిందిటగా?' అన్నాను టాపిక్ మారుస్తూ.

పండిత డి. గోపాలాచార్యులవారి
బాలప్రాశ
బిడ్డలకు
రుచికరమైన టానిక్కు
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
100, పి.సి. సాలై మదరాసు 17

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



రు. 285/— వెలగల ప్రపంచ ప్రఖ్యాత "నేషనల్ డీలక్స్" 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలకు రు. 10 వంతున చెల్లించి పొందండి. ప్రతి గ్రామమునకు, పట్టణమునకు పంపవచ్చు. వెంటనే వ్రాయండి

IMPEX INDIA (WAP)
P. B. 1045, DELHI—6.

ఏజెంట్లు కావలెను

విరామకాలంలో పనిచేస్తూ, నెలకు రు. 180 మొదలు రు. 300 మరియు కమిషన్ పొందు పద్ధతిమీద మిక్కిలి ప్రఖ్యాతిగల మా ఫౌంటెన్ పెన్ కలములు, మరియు బాల్‌పాయింట్స్ వగైరాలకు ఏజెంట్లు కావలెను. ఉచిత షరతులకు మరియు శాంపిల్ పెట్టుకు వ్రాయండి.

ANGLO AMERICAN
STORES (Regd)
P. B. 1123, (WAP) Delhi-6.

రౌడీ పిల్ల

'అవునట! అమ్మ అంటోంది.' అంది నవ్వుతూ.

'కుర్రాడు వచ్చాడా ?'

'తర్వాత చెబుతాగానీ, సాయంత్రం నాలుగింటికోసారి నువ్ రావాలి! నీతో ఓ చిన్న పనుంది...' అంది మెల్లగా.

'ఏమిటది ?' అన్నా న్నేను ఆశ్చర్యంగా.

'ముందు నువ్ రావోయ్. తర్వాత చెప్తాను. ఆడపిల్లలాగా భయపడతావేం?' అంది నవ్వుతూ.

సాయంత్రం నాలుగింటికి మళ్లీ ఆమె దగ్గర కెళ్లాను. సీత అప్పటికే డ్రస్ చేసుకొని ఉంది. నల్లని పువ్వులచీర కట్టుకొని ఆదేరంగు జాకెట్ వేసుకొంది. నన్ను చూడగానే 'పద అలా తిరిగొద్దాము' ... అంటూ బయల్దేరింది. రోడ్డుమీద కొచ్చేసరికి అప్పుడే మంగినపూడి బస్ వస్తోంది,

'మనం ఈ బస్‌లోనే వెళ్లాలి!' అంది సీత.

'ఎందుకు ?' అన్నాన్నేను ఆశ్చర్యంగా.

'ఎందుకేమిటి నీ మొఖం! వెధవ ప్రశ్న లేయకు...'

ఇద్దరం బస్‌లో సీషోర్ చేరుకొన్నాము. ఇసుకలో తీరంవెంబడే చాలాదూరం నడిచాము. నేను పూర్తిగా సస్పెన్స్‌లో మునిగిపోయి ఉన్నాను. ఎప్పుడూ ఏదో మాట్లాడే సీత అసలు నోరు మెదపడమే లేదు. సీరియస్‌గా ఏదో ఆలోచిస్తోంది. బాగా ఎదిగిన సరుగుడు చెట్లమధ్య ఇద్దరం కూలబడ్డాము.

'ఏమిటి విశేషాలు చెప్పు!' అన్నాను.

తలెత్తి నావంక చూసింది సీత. ఆమె మొఖం మీద అస్తమించేస్తున్న సూర్యుడి నీరెండపడి తళ తళ మెరుస్తోంది. సముద్రం ఘోష అంతకంతకూ ఎక్కువవుతోంది.

'ఎన్నాళ్లకి సీతా! నిజమయిన ఆడదానిలా అలంకరించుకొన్నా వివాళ. ఎంత బావున్నావో తెలుసా ఇప్పుడు ?' ఆమె వంకే చూస్తూ అన్నాను.

చాలాదూరంలో నలుగురు కుర్రాళ్లు సముద్రం లోపలికివెళ్లి స్నానం చేస్తున్నారు.

'వాడొస్తాడయ్యా మీన్ ? ఇన్నాళ్లూ మొగాడిలా ఉన్నానా?' అంది సీత నవ్వుతూ.

'ఏం ? ఇంకా సందేహమా ?'

'ఏమో! నువ్వన్నది నిజమే అయుండొచ్చు. కాని ఆడది తలొంచుకు నడవటం, ఎప్పుడూ సిగ్గుపడుతూ ఉండడం, పాంట్లు, షర్టులు వేసుకోకుండా చీరలే కడుతూ ఉండడం, గాజులు వేసుకోడం, ఒక్క మొగాడికే హృదయం ఇచ్చేయడం, వాడు గర్భంచేసి పారిపోతే ఘొల్లున ఏడ్చేయడం, మొగుడు భస్మీ మగవాడిలా రెండో పెళ్లి చేసుకోకుండా మూల కూర్చుండటం — ఇవన్నీ ఆడదాని లక్షణాలని ఈ కుళ్లు సన్యాసులు, సన్యాసినులు అనుకొంటున్నారు. ఇలాంటి రిపేరుకి రాల్లేని ఆలోచనలు తొంభయితొమ్మిది పాళ్లు కేవలం ఆడాళ్లలోనే వున్నయి. పైగా పబ్లిసిటీ లేక మన రచయిత్రులు ఉండుండి ప్రతి కథలో మగాళ్లని దుమ్మెత్తి పోస్తుంటారు—ఆడదాన్ని అణగద్రొక్కిన మగజాతి మీద వ్యాసం వ్రాసి ప్రక్కింటి కుర్రాడికిచ్చి పోస్ట్ చేయిస్తారు. అదిడే కవరు స్వయంగా పోస్టులో వెయడానికి ఆడతనం అడ్డొస్తుంది అక్కడే మొగాడు ఎదిగిపోతున్నాడు. వీళ్లు తాము చేయలేని పనుల గురించి నవలలు వ్రాయగలరు. కాని అదే పని మరో ఆడపిల్ల చేస్తే గుండె లవిసేలా బాధపడి ప్రచారాలు మొదలెడతారు...'

'ఈ స్పీచ్ ఇవ్వడానికి నన్నింతదూరం తీసుకొచ్చావ్, నీకేమయినా న్యాయంగా వుందా ఇది ?...' మధ్యలో అడ్డుతగిలాను సీత ఆగిపోయి కిలకిల నవ్వేసింది.

'నిజమే! అనవసరమయిన టాపిక్! కాని నేనీ లెక్చరు ఇవ్వడానికి నువ్వే కారణం. నేనివాళ ఆడదానిలా కనిపిస్తున్నానని ఎగతాళి చేశావ్...సరే! అదలావుండనీగాని...' ఓ నిముషం ఆగి మళ్లీ అందామె 'నిన్నటి నుంచీ అమ్మకీ నాకూ యుద్ధం జరుగుతోంది — అదీ నీ విషయంలో...' ఆఖరి మాటలనేప్పుడు నావంక చూడకుండా సముద్రంవంక చూస్తూ అందామె

అదిరిపడ్డాను.

'నా విషయంలోనా? ఎందుకూ ?'

సీత జవాబు చెప్పలేదు. తలవంచుకుంది,

'మాట్లాడవేం?' అన్నాన్నేను వినుగ్గా.

'ఎందుకో చెప్తాను. ముందు నేను నిన్ను కొన్ని ప్రశ్నలడగాలి. దమ్ముంటే జవాబియ్యి...' నవ్వుతూ అంది.

'ఏమిటా ప్రశ్నలు?'

'నా గురించి ఖచ్చితంగా నీ అభిప్రాయం చెప్పు!'

నాకు మతిపోయినంత పనయింది. సీతకి కొంచెం పర్‌వర్టెడ్‌నెస్ రాలేదు కదా అని పించింది.

'నీ వంట్లో బావుందా సీతా! ఇలా అడిగానని ఏమీ అనుకోకు. ఎంచేతంటే నీ మాటలు నాకేమాత్రం అర్థం కావడం లేదు—'

నా మాటలకి సీతకి కోపం కొంచెం ఎక్కువగానే వచ్చుండాలి.

'యూ ఇన్నో సెంట్‌ఫూల్!' అంది. కొంచెంసేపు నిశ్శబ్దంగా గడిచింది. సూర్యుడు పూర్తిగా అస్తమించేశాడు. సంధ్య చీకటి అలుముకొంటోంది. అలలు ఉధృతం ఎక్కువయింది. సీషోర్‌లో మేమిద్దరం తప్పితే మరెవ్వరూ కనిపించ టంలేదు.

'ఇక పోదాం పద!' అంటూ లేచి నుంచున్నాను. 'నీ తరహా చూస్తుంటే ఇవాళ ఇంటికి వచ్చేట్టులేవు...'

చేయి అందించింది సీత. అందుకొని ఆమెని పైకి లేవబోయాను. కాని హటా త్తుగా ఆమె నన్ను ముందుకి లాగటంతో ఆమె మీదికి తూలిపడ్డాను

నామెడచుట్టూ చేతులువేసి నా పెదాల మీద ముద్దు పెట్టుకొంది సీత.

నాకు అయోమయంగా వుంది. ఇది ప్రథమ స్త్రీ స్పర్శ. అదీ అందమయిన సీతది. నా శరీరం స్వాధీనం తప్పుతోంది. కానీ నా మనసు నాకు వ్యతిరేకంగా వుంది. సీతని ఈ విధంగా నేనెప్పుడూ ఊహించ లేదు. సీత అందమయిన ఓ ఆడపిల్లగా ఎప్పుడయినా అనిపించినా, మా ఇద్దరినీ ఈ విధంగా ఊహించుకోడానికి వీలుకాని స్నేహం, బంధుత్వం ఆ ఆలోచనని అక్కడే అంతం చేసినయి.

చీకటి పూర్తిగా వ్యాపించింది. ఇద్దరం బస్‌స్టాండ్‌వేపు నడకసాగించాము.

'మనిద్దరం పెళ్ళాడితే ఎలా వుం టుందీ?' సీత అంది.

వెళ్ళనేసరికి నా గుండెలు కొంచెం వేగంగా కొట్టుకొన్నయి. ఇది జరగటం కష్టం. నా తల్లిదండ్రుల్నీ, ఆమె తల్లి దండ్రుల్నీ, ఎదిరించేంత ధైర్యం నాకు లేదు నేను చాలా సాధారణమయిన మనిషిని. సీత అన్నట్టు పిరికి రాస్కెల్‌ని కూడా నేమో. నన్ను పెంచిన పెద్దాళ్ళంటే భయం. వాళ్ళు గీచిన పరిధిలోనే గడపటం నాకిష్టం. వాళ్ళ నెదిరించేంత తెలివి తేటలుకూడా నాకు లేవు. అవి భగవంతుడు నాకివ్వలేదు. అందుకు భగవంతుడంటే అప్పుడే మొదటిసారిగా నాకు ద్వేషం కలిగింది.

'కాని...సీతా! నువ్వన్నది జరగటం చాలాకష్టం!'

'ఇదే! నీనుంచి ఇలాంటి జవాబే వస్తుం దని అనుకొన్నాను. నాకు తెలుసు నువ్వెంత మొనగాడివో! అందుకే నిన్నిక్కడికి లాక్కొ చ్చేను......ఓసారి నీ నోటినుంచే విందామని పించింది. నా సంగతి నీకు బాగా తెలుసు. చిన్నప్పట్నుంచీ ఎంచేతో పెద్దాళ్ళువద్దన్న ప్రతిపనీ చేయాలనిపించేది. ఓసారి అమ్మ అంది నీ గురించి, నువ్వు ఓ ఏడెనిమిదేళ్ళు ఎక్కువ వయసుతోఉంటే నన్ను నీకిచ్చి చేసేవారుట. వెంటనే అనిపించింది నాకు. చిన్నాడయితేమాత్రం తప్పేమిటి? భార్యా భర్తల్లో ఆడది చిన్నదయి వుండాలి అనే రూల్ ఎవరు తయారు చేశారు? ఆడది పెద్దదవుతే ఏం రోగం?' ఆవేశంగా అంది సీత.

నేనేమీ మాట్లాడలేదు.

కొంచెంసేపయిన తర్వాత మళ్ళీ తనే అంది.

'పోనీ ఈ విషయం ఇంకేమీ ఆలో చించకు. నువ్వు వప్పుకో ఉంటే అది వేరే సంగతి. ఇక నాన్నారితో చెప్పే స్తాను. నేను ఎవరినయినా సరే పెళ్ళాట్టానికి రడీ అని. వాళ్ళని తృప్తి పరచటానికయినా పెళ్ళాడేయాలి. ఏం చేయను మరి...'

రోడ్డు చేరుకున్న పదినిమిషాల్లో బస్ వచ్చింది. ఇద్దరం ఓ అరగంట తరువాత ఇళ్ళు చేరుకొన్నాం. తరువాత కొన్ని రోజులవరకూ నేను సీతని చూడలేదు. చూడాలనిపించనూ లేదు. ఏదో పిచ్చెక్కి నట్టుగా ఉండేది.

రిజల్ట్సు వచ్చినయి. సీత సెకండు క్లాస్‌లో పాసయింది. ఆరోజు అనుకోకుండా సీతని కలిశాను. నేను చిలకలపూడి వెళ్తుంటే ఇంకో ఇద్దరి స్నేహితు రాండ్రతో కలిసివస్తూ కనిపించింది. నన్ను చూసి నవ్వింది.

'కంగ్రాచ్యు లేషన్స్' అన్నాను.

'థాంక్యూ! పాండురంగని గుడికివెళ్ళి

(52వ పేజీ చూడండి)



రౌడీ పిల్ల

(21-వ పేజీ తరువాయి)

కొడుకుగూడా థాంక్స్ చెప్పేసి వస్తున్నాం' అంది.

'మరి మాకు పార్టీ ఎప్పుడు?'

'ఏది? నువ్వసలు ఇంటికి రావడమే మానేశావుగా! నాకు పెళ్ళి కుదిరిపోయిందిలే! నువ్వు దాక్కోవాల్సిన అవసరంలేదు...'

ఆమె స్నేహితురాండ్రిద్దరూ కిలకిల నవ్వేశారు. నాకు చచ్చేంత సిగ్గువేసింది. వస్తానన్జెప్పి వెళ్ళిపోయిందామె. ఇద్దరు ప్రాణస్నేహితుల మధ్య అభిప్రాయభేధాలు సామాన్యంగారావు. ఓ వేళవస్తే అది మర్చిపోయేంతవరకూ వాళ్ళు కలుసుకొన్నప్పుడల్లా కలవకుండా ఉంటేనే బాగుండేదనిపిస్తుంది. సీత విషయంలో నేను చాలా తప్పుగా ప్రవర్తించానేమోనని అనుమానం నన్ను పీడిస్తూండేది. ఆమెనుంచి తప్పించుకు తిరగటానికి ఆ అనుమానమే కారణం అనుకొంటాను. గిల్టీ కాంషస్! ఓ వారం రోజులతర్వాత అమ్మ చెప్పింది. మరో పదిరోజుల్లో సీత పెళ్ళిముహూర్తం నిశ్చయించారుట. పెళ్ళికికూడా వెళ్ళాలనిపించలేదునాకు. ఆమెని పెళ్ళికూతురిగా ఓ వ్యక్తి ప్రక్కన చూడాలనుకోవడం బాధ అనిపించింది. పెళ్ళిరోజువరకూ నాలో పెద్ద సంఘర్షణ జరిగింది. వెళ్ళాలావద్దా అని. చివరకు వెళ్ళడానికే నిశ్చయించుకొన్నాను. పదింటికి ముహూర్తం అనగా ఎనిమిదింటికి వాళ్ళింటికి వెళ్ళాను. సరాసరి లోపలికినడిచి సీత ఉన్న గదిలోకి వెళ్ళాను. సీత ఓసోఫాలో కూర్చుని ఉంది. చుట్టూ మా బంధువులమ్మాయిలు కూర్చుని అల్లరి చేస్తున్నారు. బుగ్గన చుక్క, మెడలో చంద్రహారం, నుదుట పాపిడబిళ్ళ వీటితో ఓ గంధర్వ కన్యలా మెరిసిపోతోంది సీత. నన్ను చూడగానే ఆమె ప్రక్కన కూర్చున్న ఇద్దరమ్మాయిలు లేచి నుంచున్నారు. ఓక్షణంపాటు కాటుక పులుముకొన్న సీత కళ్ళు వింత వెలుగుతో మిలమిలలాడినయి.

'రా! కూర్చో!' అంది మెల్లిగా.

ఆమె ప్రక్కనే కూర్చున్నాను.

'ఏయ్ సుజీ! మీ అందరూ ఓ రెణ్ణిమిషాలు బయటికి పొండే! ఈ చిన్నాడితో కొంచెం రహస్యాలు మాట్లాడాలి...' అంది సీత. వాళ్ళు నవ్వుకొంటూ బయటకు వెళ్ళిపోయారు. నాకు గాభరా వేసింది. తలుపు గడవేసివచ్చి నాదగ్గర కూర్చుంది సీత.

'నిజం చెప్పు! ఆనాడలా ప్రవర్తించానని నామీద కోపంవచ్చింది కదూ!' నాచేతులు తన చేతుల్లోకి తీసుకొంటూ అందామె. అప్పుడామె కళ్ళనిండా నీరునిండి వుంది. గొంతుకూడా జీరబోయింది.

'చిన్నా! నాసంగతి నీకు పూర్తిగా తెలుసు. నేనెవ్వరికీ భయపడను. ఏ విషయమూ దాయను. నాకు చెప్పుకోదగ్గ స్నేహితురాండ్రెవ్వరూ లేరు. చిన్నప్పట్నుంచీ ప్రాణస్నేహితునిగా భావించింది నిన్నొక్కడినే! ఏ విషయమూ, ఎంత చిన్నదయినా సరే నీదగ్గర దాయలేదు. నాకు తెలీకుండానే నిన్ను నా హృదయంలో నిలుపుకొన్నాను. నీదగ్గరున్న చనువు, అధికారం, ప్రేమ మరెవ్వరిమీదా నాకు లేవు. నిజం చిన్నా! ఆఖరికి మా అమ్మా నాన్నలదగ్గర కూడా! కాని ఆ చిన్నవిషయం గురించి నువ్వు నాదగ్గరకు రావడం మానేశావ్! నన్ను తప్పించుకు తిరుగుతున్నావ్! నా మనసులోని విషయాలు ఇంక నేనెవరితో చెప్పుకోగలను? ... ఓ వేళ... ఆ రోజు...నాదే తప్పయితే...నన్ను క్షమించు చిన్నా ... అంతేకానీ ... ఇలా నన్ను ... దూరం చేయకు...' ఆమె కళ్ళనుండి కన్నీరు జలజలా రాలింది.

'...నేను నిన్ను కోరేది ఒక్కటే! నేను బ్రతికున్నంతకాలం నువ్వు నాకు తరచుగా కనబడుతూండాలి. లేకపోతే ... నేనే నీ దగ్గరకొచ్చేస్తాను...తెలిసిందా?...నే ననుకొన్నవేవీ ఎలాగూ జరగలేదు ... కనీసం ఇదయినా జరగనీ...ఏం?...' ఆఖరి మాటలంటున్నప్పుడు ఆమెకి దుఃఖం ఆగలేదు. నా హృదయంమీదకి ఒరిగిపోయి వెక్కివెక్కి ఏడ్చేసింది. ఆమెని చూస్తుంటే నాకూ దుఃఖం ఆగలేదు. జీవితంలో, ఊహ తెలిసింతర్వాత, అప్పుడు మొదటిసారిగా నేనూ ఏడ్చేను.

'ఏడవకు సీతా! లే! ప్లీజ్!... ఇంకెప్పుడూ ఇలా చేయను...లే!' రుమాలుతో ఆమె కన్నీళ్ళు తుడిచాను. కొంచెం సర్దుకొందామె.

'నీమీద కోపమేమిటి! అలా ఎందుకనుకొన్నావ్? నీ కోరిక తీర్చలేకపోయినందుకు నామీద అసహ్యంవేసి నీక్కనబడలేదు... అంతే!'...సీత లేచి నుంచుంది.

నేను వెళ్ళి తలుపు తీసివేశాను.

'రహస్యాలు అయిపోయినయ్యా?' అంటూ సీత చుట్టూ మూగారు ఆ అమ్మాయిలు.

'నేను వెళ్తాను సీతా!' అంటూ బయటికి వచ్చేశాను. పెళ్ళి పందిట్లోకి వచ్చేసరికి ఓ అమ్మాయి నావంకోసారి ఎగాదిగా చూసి, నవ్వుకొంటూ వెళ్ళిపోయింది. ఖంగారుపడి నన్ను నేను పరీక్షగా చూసుకొన్నాను. గుండెలదగ్గర నల్లగా కాటుక ముద్రలు పడినయి. చచ్చేంత సిగ్గువేసింది. వెంటనే ఇంటికి పరిగెత్తాను.

పెళ్ళి అయిపోయింది. సీత భర్తతో మాట్లాడాను. అతను చాలా హుందాగా, ఆకర్షణీయంగా వున్నాడు. నన్ను నేనే పరిచయం చేసుకొన్నాను, సీత నాకు వదినవుతుందనీ, ఇద్దరం చిన్నప్పటినుంచీ కలిసి పెరిగామనీనూ!

'సీత క్లోజ్ ఫ్రెండ్‌తో కలవడం చాలా సంతోషంగా వుంది!' అన్నాడతను. మర్నాడు సీత హైద్రాబాద్ వెళ్ళిపోతూంటే బస్‌స్టాండ్ వరకూ నేనూ వెళ్ళాను.

'నన్ను మర్చిపోవుకనూ! ఉత్తరాలు వ్రాస్తూండు...'

ఎవ్వరూ వినకుండా పిలుచుకొని అంది సీత. తల ఊపాను: బస్ కదిలింది. సీత కర్చీఫ్ వూపింది. బంగారు బస్‌స్టాండ్‌లో అనేకమందికి వీడ్కోలిచ్చేను. కాని సీత వెళ్ళిపోయింతర్వాత ఆ వూళ్ళో మరింక నాకెవ్వరూ లేరనిపించింది. తర్వాత కొన్నిరోజుల వరకూ నేను మామూలు మనిషిని కాలేక పోయాను.

ఆ సంవత్సరంలోనే సీత రెండుమూడు సార్లు అతనితో కలసి వచ్చింది కానీ, ఒంటరిగా మాట్లాడ్డానికి నాకు అవకాశం దొరకలేదు. అదివరకటి ఉత్సాహం చురుకుతనం ఆమెలో లోపించినట్లు అనుమానం కలిగింది నాకు. ఆమెకు మొగపిల్లాడు కలిగినట్లు ఓ రోజు అమ్మ చెప్పింది. సంతోషం ప్రకటిస్తూ వాళ్ళరికీ ఓ కవరు వ్రాశాను. కాని ఎటువంటి జవాబూ రాలేదు. బి. ఏ. అయింతర్వాత వైజాగ్‌లో ఎమ్మే చదవటానికి వెళ్ళాను. అప్పుడో సారి ఆమె క్షేమ సమాచారాల గురించి ఉత్తరం వ్రాసేను. దానికీ జవాబులేదు. నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. ఆరోజు●

లాగా చెప్పిన సీత ఎందుకింత నిర్లక్ష్యం చేసిందో అవగాహన కాలేదు. సెలవుల్లో ఆమెని చూడ్డానికోసారి హైద్రాబాద్ వెళ్ళాలనిపించి, నేను ఫలానా రోజున వస్తున్నాననీ, బస్‌స్టాండ్‌కెవరయినా వస్తే బావుంటుందనీ, ఇంటి నుంచి లెటర్ వ్రాసేను. దీనిక్కూడా జవాబు లేదు. వెంటనే ప్రయాణం విరమించుకొన్నాను. బహుశా ఆమె ఇప్పుడు నన్నూ, గడచిన రోజులనూ మర్చిపోయి వుండొచ్చు.

పరీక్షలు వ్రాసింతర్వాత రిజల్ట్సు కోసం ఎదురుచూస్తూ ఇంట్లో కూర్చున్నాను. ఓ రోజు సాయంత్రం బయటకి పోవడానికి తయారవుతూండగా టెలిగ్రాం వచ్చింది. సీత భర్త ఇచ్చాడది.

'సీత సీరియస్ స్టార్ట్ ఇమీడియట్లీ...'

అకస్మాత్తుగా ఇంత ప్రమాదం ఎందుకయిందో! అత్తయ్యావాళ్ళు సీతదగ్గర కెళ్ళి న్నాల్రోజు లవుతోంది సీతకి ఓవేళ అప్పటినుంచే ఏదయినా జబ్బుగావుందా? ఏదీ అర్థంకాలేదు. ఆ రాత్రే బస్‌కి బయల్దేరేను. బస్ ఎక్కుతోంటే పెళ్ళయి సీత, భర్తతో హైదరాబాద్ వెళ్ళిన రోజు గుర్తుకొచ్చింది. నాకు తెలీకుండానే కళ్ళ వెంబడి నీళ్ళు తిరిగినయి. బస్ పోతూంటే చాలా సేపటివరకూ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ గడిపాను 'సీత వెంటనే కోలుకోవాలని.'

హైద్రాబాద్ చేరేసరికి ఉదయం అయిదున్నర అయింది. ఆటోరిక్షాలో ఓ అరగంట వెదికి సీత ఇల్లు చేరుకున్నాను ఇంట్లో ఇంకా లైట్లు వెలుగుతోనే వున్నయి. హాల్లో సీతభర్తా, మామయ్యా కూర్చుని ఉన్నారు. నన్ను చూడగానే అతను లేచి నా దగ్గర కొచ్చేడు.

'మీరు కొంచెం ఆలస్యంగా వచ్చేరు! రండి!' అంటూ లోపలికి దారితీశాడు. నా శరీరమంతా వణుకుతోంది. చెమటలు పడుతున్నయి. అడుగులు తడబడుతూండగా అతని వెనక నడిచాను. గదిలో మంచం చుట్టూ నలుగు రయిదుగురు ఆడాళ్ళు నుంచునిఉన్నారు. అత్తయ్య ఓ మూల కూర్చుని రోదిస్తోంది. సీతమీద కప్పిన దుప్పటి తొలిగించి చూశాను. ప్రశాంతంగా నిద్రపోతున్నట్లుందామె ముఖం. నా కళ్ళవెంబడి నీళ్ళు రావటంలేదు. జరుగకూడనిది జరిగిపోయింది. గుండెలు పిండేస్తున్నట్లు బాధ మనసంతా ఖాళీ అయిపోయింది. బాగ్ తీసుకొని బయటకు నడిచాను. అతను గేటువరకూ వచ్చాడు నాతో. అక్కడ ఆగి అన్నాడు.

'మీతో కొంచెం మాట్లాడాలి!'

ఆగి అతనివేపు తిరిగాను. నాకేమీ వినాలనిపించటం లేదు. నా జవాబుకోసం అతను ఎదురు చూడలేదు.

'సీతని నేను అన్యాయంచేశాను. ఆమెని చిత్రవధ చేశాను. నాకు తెలుసు నేనేమి చేస్తున్నదీ! కాని నిస్సహాయుణ్ణి! భార్య ఇంకో పురుషుడిని అదివరకే ప్రేమించిందనీ, ఇంకా అతన్నే ఆరాధిస్తోందనీ తెలిస్తే ఏ మొగాడు సహించగలడు? తన సంగతెలా ఉన్నా తన భార్య మాత్రం తననే ప్రేమించాలనీ, మరో పురుషుడిని కన్నెత్తి చూడకూడదనీ ప్రతి మొగాడూ కోరుకొంటాడు కానీ నన్నుసీత నిర్లక్ష్యం చేసింది. తను నా భార్యలా మెలిగేదికాదు. మనసిచ్చి ఎప్పుడూ మాట్లాడలేదు. నేను నిలదీస్తే చాలారోజుల తర్వాత చెప్పింది. తను మిమ్మల్ని ప్రేమించినట్లు, తన హృదయంలో మరొకరికి చోటులేనట్లూ! ఇక్కడే, అప్పటినుంచే నేను దయాదాక్షిణ్యాలు మిగలని పశువుగా మారిపోయాను. బార్‌లో త్రాగివచ్చి, రోజూ రాత్రిళ్ళు ఆమెని చావమోదేవాణ్ణి. చాలాసార్లు స్పృహ తప్పేంతగా కొట్టాను. మీ దగ్గర్నుంచి వచ్చిన ఉత్తరాలన్నీ చింపి అవతల పారేశాను. అప్పటినుంచీ ఆమె తెగించింది. ఎదురు తిరిగి జవాబిచ్చేది నాకు. ఆమె అంటే నాలో కసి పేరుకు పోయింది. కొద్దిరోజుల క్రితం ఆమె సూట్‌కేసులో మీ ఫోటో కనిపించింది నాకు. ఆమెని చాలా తీవ్రంగా హింసించాను. ఆమె గడపకు కొట్టుకొని పడిపోయింది: తలకి పెద్ద గాయమయింది. ఆ తరువాత నాలుగురోజులు సీత మూసిన కన్ను తెరవకుండా పడి వుంది. వాళ్ళమ్మా నాన్నా వచ్చి డాక్టరుని పిలిపించారు. నిన్నంతా మీ పేరే కలువరిస్తోంది. డాక్టరు పెదవి విరిచిం తర్వాత మీ కోసం టెలిగ్రాం ఇచ్చాను. కనీసం ఆఖరి గడియల్లో మీరామెను చూడగలరనుకొన్నాను...'

టాక్సీని పిలిచాను. బాగ్ లోపల పెట్టి కూర్చున్నాను. అతను కిటికీ దగ్గరకొచ్చాడు. అతని కళ్ళవెంబడి నీళ్ళు కారుతున్నయి.

'నేను రాక్షసుణ్ణి! ఒప్పుకొంటాను. కాని నేనలా మారడానికి కారణం మీరు కూడా! సీత మిమ్మల్ని ప్రేమించింది. మధ్యలో ఏమీ తెలియని నన్ను చేసుకొంది. జీవితం మీద ఎన్నో కోరికలూ కలలూ నింపుకొన్న నా జీవితం నరకం చేసి, నన్నో రాక్షసుడిగా మార్చింది ... అందుకు ప్రతిఫలం అనుభవించింది ... దీనంతటికీ కారణం...మీరు...మీరు...'

టాక్సీ కదిలింది. హఠాత్తుగా నా దృష్టి గేటుప్రక్కనే నుంచునిఉన్న ఓ మూడేళ్ళ కుర్రాడిమీద పడింది. చిన్న నిక్కరూ చొక్కా వేసుకొని నా వంకే చూస్తున్నాడు. వాడినిచూసి ఉలిక్కిపడ్డాను వాడు అచ్చం నాపోలికే.

టాక్సీ మలుపు తిరిగింది. ఆఖరుసారిగా వెనక్కు తిరిగి చూశాను. అతను పిచ్చివాడిలా జుట్టు పీక్కొంటున్నాడు. నాచెంపల మీదగా వెచ్చని కన్నీరు జారిపోతోంది ...

'రౌడీపిల్ల ఇక లేదు' ●

తెలంగాణా సమస్యా- ఇతరుల అభిప్రాయాలు

ఇటీవలే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఒపీనియన్ సంస్థ వారుచేసిన అభిప్రాయ సేకరణ ఇతర రాష్ట్రాలలో తెలంగాణా సమస్య లేక ఉద్యమం గురించి ఉన్న అభిప్రాయాలని గురించి కొంత తెలుపుతుంది. ఈ అభిప్రాయ సేకరణ బొంబాయి, మదరాసు, కలకత్తా, ఢిల్లీలో 1000 మందికి పైగా అడిగి చేసినదిట.

95 శాతానికి ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ఉందని తెలుసుట. కాని 64 శాతం ఈ ఉద్యమాన్ని ఖండిస్తున్నారుట. (బలపరిచేవారి సంఖ్య 19 శాతంట.)

రాష్ట్రపతి పాలన మంచిదని 50 శాతం అనుకుంటున్నారుట. మిలిటరీ పాలన కావాలని కోరేవారి శాతం 52 ట.

(ఇ. వి.)